01ATP28F_01ATP28F.qxd 28-02-2023 PM 11:07 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 01 మార్చి 2023 పేజీలు : 04

రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పుడు రామరాజ్యం నడుస్తోంది

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మంత్రి ఉషాశ్రీ చరణ్

- నిష్టూరాలు అయిన కూడా ఎదిగేవాళ్లను తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెన్ను తట్టి ప్రోత్సహిస్తారు
- పరిటాల కుటుంబ పరిపాలనలో దౌర్జన్యాలు, రక్త పాతాలే
- పట్టభద్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
- వెనపూస రవిని ఎమ్మెల్సీగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిది
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
- ఎమ్మెల్సీ గెలుపుతో టిడిపి దుష్ప్రచారానికి చెక్ పెట్టాలి : మంత్రి ఉషాశ్రీ చరణ్

రాప్తాడు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మనలో ఒకరు ముందుకు వెళ్తారంటే వెన్ను తట్టి ప్రోత్సహిస్తాం..ఎంతో మందిని గొప్ప స్థానాలకు వెళ్లేందుకు ప్రోత్సహించాం. నిష్టూరాలు అయినా కూడా ఎదిగేవాళ్లను తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అనే వాడు వెన్ను తట్టి ప్రోత్సహిస్తాడు. అలాంటి వారికి వెన్నంటి నిలిచామనేది చరిత్రే సాక్ష్యం. ఈ రోజు కూడా వెన్నపూస రవిని ఎమ్మెల్సీగా గెలిపిం చుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై మంగళవారం అనంతపురం రుద్రం పేట సమీపంలోని వాల్మీకి భవనంలో రాప్తాడు నియోజకవర్గంలో బూత్ కమిటీల సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, మండల క న్వీనర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి ఉషాశ్రీ చరణ్‌తోపాటు జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీలు వెన్నపూస గోపాల్‌రెడ్డి, మంగమ్మ, ఎంపి గోరంట్ల మాధవ్, వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నియోజకవర్గ పరిశీలకులు హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. వెన్నపూస రవి మన అందరికీ ఆప్తుడు, మనలో ఒక్కడు. కార్యకర్తగా మొదలై జడ్పిటిసి సభ్యుడిగా, జడ్పి ఫ్లోర్ లీడర్‌గా పని చేశారన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బరిలో నిలిచారన్నారు.

బిసిల ఓట్ల చిత్తశుద్ధి ఉన్నం సీఎం :

మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. కురుబ సామాజిక వర్గానికి చెందిన నేను జగన్ ఆశీస్సులతో ఈరోజు మంత్రిగా మీ ముందు ఉన్నాను. వాల్మీకి కులానికి చెందిన మ ంగమ్మకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. మరో మహిళ గిరిజమ్మకు జడ్పి చైర్మన్‌గా, యాదవ కులానికి చెందిన నరసింహయ్యను పార్టీ జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించారన్నారు. బిసిల పట్ల జగన్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. బిసిల పట్ల ఆయనకు విశాలమైన మనసు ఉంది. నా బిసి, నా ఎ స్సీ, నా ఎస్టీ, నా మైనార్టీ అని చెబుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎ ప్పటికీ గుర్తు పెట్టుకోవాలి. తెలుగుదేశం పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలకు ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపుతో చెక్ పెట్టాలి. పట్టభద్రులు, టీచర్లు ఆలోచించండి, వైఎస్ఆర్‌సిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఏ మాత్రం సందేహాలు లేవు. కచ్చితంగా రెండు స్తానాలను మంచి మెజార్టీతో గెలుస్తాం.

దమ్ముంటే నిరూపించు జె.సి.

- జెసి ప్రభాకర్‌రెడ్డికి సవాల్ విసిరిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి - తాడిపత్రి నియోజకవర్గంలో రిజర్వాయర్లు, చెరువులకు నీరు ఇచ్చిన ఘనత మాదే - ప్రజాసంక్షేమయాత్రలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

పెద్దపప్పూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

గ్రామాల్లో కక్షలు పెంచడానికి కరపత్రాలు వేయడం కాదు, దమ్ముంటే ఇసుక రవాణాలో నాకు సంబంధం వుందని నిరూపించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జె.సి ప్రభాకర్‌రెడ్డికి సవాల్ విసిరారు. జె.సి సోదరులు అధికారంలో వున్నప్పుడు అక్రమ ఇసుక రవాణా జరిగినట్లు నిరూపిస్తానన్నారు. కరపత్ర రాజకీయాలు మాని ఈ నెల 10న పెద్దపప్పూరు మండల కేంద్రంలో జరిగే బహిరంగసభలో ఇసుక రవాణాలో నాకు సంబంధం వుంటే నిరూపించాలని ఆయన అన్నారు. పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోట గ్రామంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం ప్రజాసంక్షేమయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు హాజరయ్యారు. ముఖ్యఅతిథులుగా అనంతపురం ఎంపి తలారి రంగయ్య, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి హాజరయ్యారు. ముచ్చుకోట నుండి వరదాయపల్లి, అమ్మలదిన్నె మీదుగా జె.కొత్తపల్లి వరకు పాదయాత్ర సాగింది. ఆయా గ్రామాల్లో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ కార్యక్రమాన్ని సాగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభావేదికలపై ఆయన ప్రసంగించారు. గ్రామాల్లో పేదలకు సంక్షేమ పథకాలు అమలులో గాని, రిజర్వాయర్లకు చెరువులకు నీళ్లు ఇచ్చిన ఘనత మాకే చెందుతుందన్నారు. గతంలో చాగల్లు రిజర్వాయర్‌లో ఇసుక తప్ప నీళ్లు కనబడేవి కాదన్నారు. వర్షాకాలంలో అరకొర నీళ్లు వచ్చినా జె.సి సోదరుల భూములకు కట్టలు కట్టి నీటిని మళ్లించుకున్న ఘనత వారికే చెందుతుందన్నారు. గ్రామాల్లో ఇప్పటికే కొంత మంది జె.సి సోదరుల దగ్గర బానిస బ్రతుకు బతుకుతున్నారని కనీసం వారి ముందు కుర్చీలో కూర్చొనే దౌర్భాగ్య పరిస్థితి ఇప్పటికి వుండదన్నారు. మరోసారి తనను గెలిపిస్తే తాడిపత్రి రూపురేఖలు మార్చేస్తానన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఎలాంటి కక్షలకు గొడవలకు తావులేకుండా ప్రశాంతంగా తాడిపత్రిని రూపొందిస్తామని ఆయన తెలియచేశారు. ఈ కార్య క్రమంలో జెడ్‌పిటిసి రమాదేవి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, ఉపాధి హామి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమనాథ్‌రెడ్డి, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, శివారెడ్డి, రామచంద్రారెడ్డి, రాజశేఖర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియలోఎలాంటి పొరపాట్లకు తావివ్వద్దు

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎన్నికల నియమనిబంధనల ప్రకారం పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వద్దని, పూర్తి స్థాయిలో శిక్షణ తీసుకొని సమర్థవంతంగా నిర్వహించాలని పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం పుట్టపర్తి పట్టణంలోని సాయిఅరామం నందు పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై నిర్వహించిన మొదటి శిక్షణా తరగతులల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 54 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయులకు సంబంధించి 32 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అనుమానాలు ఉన్నా మాస్టర్ ట్రైనర్లచే సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. రెండు విడతలపాటు శిక్షణ నిచ్చిన అంశాలపై మూడవ విడత శిక్షణలో పోలింగ్ ప్రక్రియపై టెస్టులు నిర్వహిస్తామని, ఇందుకు సంబంధించిన ప్రశ్నలు తయారు చేయాలని ఆహుడా డిప్యూటీ కలెక్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన పొంది బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శక సూత్రాల బుక్‌లెట్‌లను ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా చదివి ఆకలింపు చేసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా సంబంధిత అధికారులపై తీవ్ర, కఠిన చర్యలు ఉంటాయని, ఇలాంటి ఫిర్యాదులు రాకుండా ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని విధాల సన్నద్ధంగా ఉండాలన్నారు. అనంతరం డిఆర్‌ఓ కొండయ్య మాటాల్డఉతూ, ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా మీ విధులు నిర్వర్తించాలని,బ్యాలెట్

హాజరైన పోలింగ్ అధికారులు

పేపర్ అకౌంట్‌ను పరిశీలించుకోవాలని, పిఓ డైరీ, డిక్లరేషన్ మొదలైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ, ధర్మవరం, పుట్టపర్తి, కదిరి డివిజన్లకు సంబంధించిన ఎన్నికల అధికారులు, పోలింగ్/సహాయపోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ పేపర్ల పంపిణీ మార్చి 11న చేపడుతాం

- రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల బ్యాలెట్ పేపర్ల పంపిణీ మార్చి 11న చేపడతామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. మగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పుట్టపర్తి, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన డిఆర్‌ఓలు, నోడల్ ఆఫీసర్లతో శాసనమండలి ఎని ్నకల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లపై విసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాలెట్ పేపర్లప్రింటింగ్, పంపిణీ అనంతపురం కలెక్టరేట్ నుంచి మార్చి 11వ తేది ఉదయం 9:00 గంటల నుంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఐదు జిల్లాల నుంచి సంబంధిత జిల్లా ఎన్నికల అధికారి అథారిటీ లెటర్లతో అధికారులను అనంతపురానికి పంపి బ్యాలెట్ పేపర్లను తగిన బందోబస్తుతో తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. ఆ తర్వాత ఆ బ్యాలెట్ పేపర్లను ఆయా జిల్లాల నుంచి పోలింగ్ స్టేషన్లకు పంపాల్సి ఉంటుందన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి శాంతి భద్రతలు, బందోబస్తు ఏర్పాట్లను ఆయా జిల్లాల ఎన్నికల అధికారిఎస్పీలు కలిసి చేపట్టాల్సి ఉంటుందన్నారు. మండల, మున్సిపల్ స్థాయి ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషన్లతో ఎంసిసిటీమ్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఓటర్లకు ఓటర్ స్లిప్పులను మంగళవారం నుంచి అనంతపురంలో పంపిణీ చేస్తున్నామన్నార. ఇతర జిల్లాలు కూడా మార్చి 7వ తేదీ లోపల ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మార్చి

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్

13వ తేది ఎన్నికలు పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను వారు ఏర్పాటు చేసుకున్న స్ట్రాంగ్ రూమ్‌లలో భద్ర పర్చుకోవాలన్నారు. అనంతరం మార్చి 14వ తేది అనంతపురంలోని జెఎన్‌టియులో రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ వచ్చిన సిబ్బందికి కౌంటింగ్‌పై మార్చి 15వ తేదిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వారంతా 16 నాటి కౌంటింగ్‌లోపాల్గొంటారన్నారు. కౌంటింగ్ సెంటర్‌లో ఆరు జిల్లాలకు సంబంధించి ఆరు స్ట్రాంగ్ రూమ్‌లు గ్రాడ్యుయేటర్లకు, మూడు స్ట్రాంగ్ రూములు టీచర్లకు ఏర్పాటు చేశామన్నారు. డీఆర్‌ఓ గాయత్రి దేవి మాట్లాడుతూ.. మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్‌కి సంబంధించి పోలింగ్ అధికారుల జాబితాను ఆయాజిల్లా ఎ న్నికల అధికారి సంతకంతో అనంతపురం ఆర్‌ఓకు పంపాలన్నారు. వాటిన ఆధారంగా సర్టిఫికెట్‌ను ప్రధాన ఎన్నికల అధికారికి, ఎన్నికల కమిషన్‌కు పంపడం జరుగుతుందన్నారు. ఓటర్ స్లిప్పులు ఓటర్లకు మాత్రమే పంపిణీ చేయాలని, గుంపు గుత్తగా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ నోటల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు కల్పించడంలో

అధికారులు విఫలం

- ఇలాగే ఉంటే గ్రామాలు ఖాళీ

వలస వెళ్తున్న కూలీలు

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోనేహాల్, ఉద్దేహాళ్, ఏలంగి, గోవిందవాడ, ఉంతకల్లు, నేమకల్లు, బొమ్మనహాళ్, గ్రామాలకు చెందిన కూలీలు మంగళవారం సాయంత్రం బెంగుళూరుకు వలస వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఉపాధిహామీ కూలీలు చరవాని ద్వారా మాట్లాడుతూ.. రెండు మాసాలైన పని చేసిన కూలీలకు డబ్బులు ఇవ్వలేదని, ఒక్కొ గ్రూపులో 20 మంది సభ్యులు కూలీలు పని చేస్తూ దానికి తోడు అదనంగా 10 మంది కూలీల పేర్లు నమోదు చేయడం వల్ల 200 కూలీ పడాల్సిన చోట 150 రూపాయలు మాత్రమే పడుతోందని, ఉపాధిహామీ కూలీలకు అందజేయాల్సిన పని ముట్లు గడ్డిపారలు, చలికిపారలు, గంపలు గత మూడు సంవత్సరాలుగా అందడం లేదని అంతేకాకుండా ఉపాధిమామీ కూలీలకు తాగునీరు, అంగవైఖల్యంకూలీలకు, చిన్నపిల్లలకు షెల్టర్లు ఏర్పాటు చేయలేదని, కనీసం మౌలిక సదుపాయాల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పని దినాలను వంద రోజుల నుంచి 60 రోజులకు తగ్గించారని, వీటన్నింటిపై మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ కరువై మేటిలే ఫీల్డ్ అసిస్టెంట్లుగా మారి ఉపాధి పనులను భ్రస్టు పట్టిస్తున్నారని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్ననిరుపేదలకు కల్ప వృక్షంగా నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలాగే కొనసాగితే గ్రామాలకు గ్రామాలే ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని, ప్రభుత్వం చేపట్టిన పనులను అధికారులు నీరు గారుస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పర్యవేక్షించిచర్యలు తీసుకోకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూలీలను కించ పరిచినట్లే నని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

సిఎం చేతులు మీదుగా రైతు భరోసా నిధులు విడుదల

- అనంతపురం జిల్లాకి 59 కోట్లు

చెక్కును అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం తెనాలిలో వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ మాండోస్ తుపాన్ ప్రభావం వల్ల నష్టం పోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి విడుదల చేశారు. మంగలవారం ఉదయం 10:30 గంటలకు గౌరవ జిల్లా కలెక్టర్ అనంతపురం అధ్యక్షతన కలెక్టరేట్‌లోనిమినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కార్యక్రమం నిర్వహజంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతులు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా వైఎస్ఆర్‌రైతు భరోసా-పిఎం కిసాన్ కింద 2,83,229 మంది రైతులకు రూ.59.11 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.

అలాగే మాండోస్ తుఫాను ప్రభావం వల్ల నష్ట పోయిన 241 మంది రైతులకు రూ.26.70 లక్షల రూపాయలు విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన మెగా చెక్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రనాయక్, జిల్లా ఉద్యానవన అధికారి, జిల్లా సెరికల్చర్ అధికారి, వెటర్నరీ అధికారి, అనంతపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, అనంతపురం డివిజన్ వ్యవసాయ అధికారులు, జిల్లా రైతులు పాల్గొనడం జరిగింది.

జిల్లాలో 2.68 లక్షల మంది రైతులకు రూ.56.54 కోట్లు పంపిణీ



రైతులకు మెగా చెక్‌ను పంపిణీ చేస్తున్న వ్యవసాయాధికారి సుబ్బారావు

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 2,68,947 మంది రైతులకు రూ.56.54 కోట్లు వై.ఎస్.ఆర్ రైతుభరోసా-పిఎం కిసాన్ మూడవ విడత క్రింద రైతుల ఖాతాలకు జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు తెలియజేశారు. మంగళవారం పుట్టపర్తిలోని మండల పరిషత్‌కార్యాలయం సమావేశ మందిరంలో 2022-23 యేడాదిలో డా.వై.ఎస్.ఆర్ రైతుభరోసా-పిఎం కిసాన్, 2022 మాండోస్ తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీలపై సమావేశం నిర్వహించారు. మాండోస్ తుఫాను ప్రభావంతో వర్షాలు, వరదల వల్ల నష్టపోయిని 226 మంది రైతులకు రూ.19.37 లక్షల చెక్‌ను కూడా ఈ సమావేశంలో పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు మాట్లాడుతూ, రైతులకు సాగు ఖర్చు క్రింద పెట్టుబడి సాయం అందించాలనే ఉద్దేశ్యంతో అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి రూ.13,500లను అందించడం జరుగుతోందన్నారు. ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్‌లోనే పరిహారం అందించడంలో భాగంగా 2022లో మాండోస్ తుఫాను వర్షాలు, వరదలకు జరిగిన నష్టానికి ఇన్‌పుట్ సబ్సిడీని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద వ్యవసాయ శాఖ పరిధిలో 192 మందిరైతులకు 99.530 హెక్టార్లకుగాను 14.15 లక్షల రూపాయలు, ఉద్యాన వన శాఖ పరిధిలో 34 మంది రైతులకుకు చెందిన 31.25 హెక్టార్లకుగాను రూ.5 లక్షల రూపాలయను కలిపి మొత్తం 226 మంది రైతులకు 19.37 లక్షల చెక్‌ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ ఇన్‌పుట్ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన వన శాఖ అధికారులు చంద్రశేఖర్, సిరికల్చర్ జెడి పద్మమ్మ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, డిఆర్‌సి డిడి రామనాయక్, శాస్త్రవేత్త రామసుబ్బయ్య, రైతులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 28-02-2023 PM 10:34 Page 1

భూమిరెడ్డికి ఓటేద్దాం .. జగన్ ప్రభుత్వానికి బుద్ధిచెబుదాం..

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి

ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

శెట్టూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యతోటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఉపాధ్యాయులను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కోరారు. మంగళవారం అనంతపురం జిల్లా శెట్టూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ సూ ్కల్, కెజిబివి స్కూల్, పెరుగుపాళ్యం జిల్లా పరిషత్ పాఠశాల, తిప్పనపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాల, కనుకూరు ఉన్నత పాఠశాల, మాకొడికి ఉన్నత పాఠశాలల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమతరాయ చౌదరి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకుడు చౌళం మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధా ్యయుల పట్ల, నిరుద్యోగుల పట్ల జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్‌జి శివశంకర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, రాష్ట్ర రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మినారాయణ, మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డీకె రామాంజినేయులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మాజీ సర్పంచు కొత్తపల్లి గోవిందరెడ్డి, ఉటంకి రామాంజినేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గురుప్రసాద్, రంగప్ప, జయరాములు, మాజీ సర్పంచు గురుప్రసాద్, జి.ఈరన్న, ఉపేంద్ర, టీ.ఈరన్న, చరణ్, మోహన్, వీరేష్, పాపసాని దేవరాజ్, నాగభూషణచౌదరి, పి.గురుస్వామి, సురేష్, వడ్డే యల్లప్ప, వీరాంజినేయులు, అందేపల్లి వీరాంజినేయులు, ప్రకాష్, మంజు, అమరేష్, దాసన్న, ఈరన్న, వన్నూరు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో విజ్ఞానాన్ని వెలికి తీయడమే సైన్స్ ఫెయిర్ ముఖ్య ఉద్దేశ్యం

- జ్యోతిర్మయి మహిళా కళాశాల, విజ్ఞాన జ్యోతి స్కూల్ యజమాని నీరుగంటి రాము

మాట్లాడుతున్న యజమాని నీరుగంటి రాము

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : పట్టణంలోని గాజులపల్లి గ్రామంలో అనంతపురం రాయదుర్గం జాతీయ రహదారి పక్కన ఉన్న విజ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జ్యోతిర్మయి మహిళా కళాశాల, విజ్ఞాన జ్యోతి స్కూల్ యజమాని నీరుగంటి రాము సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన లేదా సైన్స్ ఫెయిర్ అనగా విజ్ఞాన శాస్త్ర ఫలితాలను నివేదిక ప్రదర్శన బోర్డు నమూనాల రూపంలో ప్రదర్శించే ఒక పోటీ విజ్ఞాన ప్రదర్శనలు, ఈ ప్రదర్శన విద్యార్థులు సంవత్సర కాలమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశ: కల్పించే ఒక వేదిక. ఇది విద్యార్థులను ఒక ప్రేరణ కల్పించడంతోపాటు తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునేందుకు పరిపుష్టిగా ఉంటుంది. తాము చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం వలన ఇతర భావనాలపై కూడా అవగాహన పెరుగుతుంది. వ్యవసాయం నుంచి ఇప్పటి టెక్నాలజీ వరకు సుమారు 300 నమూనాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకము అని తెలిపారు. నమూనాలు ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి ఇంటర్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, ప్రభుత్వ ఉపాధ్యాయులు సంపత్ కుమార్, నీరుగంటి రవి, విజ్ఞాన జ్యోతి, పూర్వ ప్రిన్సిపాల్ మురళీ, ప్రస్తుత ప్రిన్సిపాల్ నరసింహరాజు, విజ్ఞాన జ్యోతి స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు డాక్టర్ పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించండి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు వి.రాంభూపాల్

ప్రచారం నిర్వహిస్తు సిఐటియు నేతలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : పట్టణంలో మంగళవారం పిడిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టు, వైసిపి, టిడిపి నాయకులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజరైన సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, మాజీ సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి పార్టీలు ఇచ్చిన మాటలను తప్పుతూ ఓ వైపు ఉద్యోగులను మరోవైపు నిరుద్యోగులను మోసం చేస్తున్నది శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అనేక మంది ఉద్యోగులు, కార్మిక, నిరుద్యోగుల సమస్యలపై గొంతెత్తుతూ నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత వుంది. ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకి అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదట ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు.

రక్తదానంచేయండి ప్రాణాలను కాపాడండి -ఛేంజ్‌ఫర్ సొసైటి


ఛేంజ్‌ఫర్ సొసైటీ సబ్యులు

బ్రహ్మసముద్రం పిబ్రవరి 28 ప్రభాతవార్త, : రక్తదానం చేసి ప్రాణాలను కాపాడండి అంటూ ఛేంజ్‌ఫర్ సొసైటీ సామాజిక కార్యక్రమాలలో భాగంగా 18 సంవత్సరాలు నిండి 45 కిలోల బరువువున్న ప్రతిఒక్కరూ వేసవిలో రక్త నిల్వలులేక ప్రాణాలు కోల్పోకుండా రక్తదానం చేయాలని అన్నారు రక్తదాన శిభిరాలకువెళ్ళి లేదా ఛేంజ్‌ఫర్ సొసైటీ టీం కార్యక్రమం నిర్వాహకులు ఫోన్ నెంబర్‌లు 6302800481,9164167011, 9966469198,7780396609 నెంబర్‌లకు కాల్చచేస్తే రక్తందాన శిభిరంను ప్రారంభిస్తామని అన్నారు గర్భిణిలు,రక్తహీనత ఉన్న పిల్లలకు అవసరమైన రక్తంను దానంచేసి ప్రాణదాతలు కావాలని అన్నారు.

ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్త కావాలి...హెచ్.ఎం

సమావేశంలో మాట్లాడుతున్న హెచ్.ఎం. నటరాజ్

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగి జన్మనిచ్చిన జన్మభూమికి, తల్లిదండ్రులకు, దేశానికి పెరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాలని నాగలాపురం ప్రధానోపాధ్యాయులు నటరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం నాగలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచింపచేసే తత్వాన్ని ప్రోత్సహించటమే సైన్స్ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని విద్యార్థులు ఉన్నత విద్యాస్థాయి నందే సైన్స్‌పై పట్లు సాదిస్తే శాస్త్రవేత్తలగా ఎదిగేందుకు సులువవుతుందని ఆయన విద్యార్థులకు సూచించారు. మన ప్రముఖ శాస్త్రవేత్త సర్.సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారని అది భారతదేశానికి ఎనలేని గుర్తింపు తెచ్చిన ఆవిష్కరణని ఆయన తెలిపారు. శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ప్రగతికి చిహ్నమని దేశప్రగతికి సైన్స్ మూలాదారమని విద్యార్థులందరు సైన్స్‌పై అవగాహన పెంచుకుని శాస్త్రవేత్తలగా ఎదగాలని ఆయన విద్యార్థులకు చెప్పారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి ప్రణాళికా బద్ధంగా చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఈ సందర్భగా హైదరాబాద్‌కు చెందిన ఎం.శ్రీదర్, ఎస్తేర్ ల కుమారుడు ఆర్యన్ పుట్టిన రోజును పురస్కరించుకుని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. దాతలకు హెచ్.ఎం., ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి ఛైర్మెన్ వన్నూరుస్వామి, ఉపాధ్యాయులు తలారి రాజప్ప, ఉమామహేశ్వర్‌బాబు, శ్రీనివాసులు, రామకృష్ణయ్య, మారెప్ప, షాహీనా, సురేష్, రాముడు పాల్గొన్నారు.

సైన్స్ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

బ్రహ్మసముద్రం,నాగిరెడ్డిపల్లిలో యంయల్‌సి ప్రచారం


ప్రచారం చేస్తున్న కన్వినర్

బ్రహ్మసముద్రం పిబ్రవరి 28 ప్రభాతవార్త, : యంయల్‌సి ఎన్నికల ప్రచారంలో బాంగంగా తెదేపా కన్వినర్ అధ్వరయంలో బ్రహ్మసముద్రం,నాగిరెడ్డిపల్లి గ్రామాలలో ఉపాధ్యాయులు,పట్టబద్రుల దగ్గరికి వెళ్ళి తెదేపా యంయల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి ప్రథమ ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించి గత ప్రభుత్వం హయాంలో ఉదోయగస్తులకు సకాలంలో జీతాలు అందిచేవాలళ్ళని ఈ ప్రభుత్వం జీతాలు ఇవ్వలేని పరిస్థితిని తెచ్చిపెట్టిందని అన్నారు ప్రతి ఒక్కరు తెదేపా గెలుపుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు

పదవతరగతి పరీక్షలురాసే విధానంపై అవగాహన సదస్సు

విధ్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం పిబ్రవరి 28 ప్రభాతవార్త, : మండలంలోని కోనాపురం పాఠశాలలో పదవతరగతి విధ్యార్థులకు పరిక్షలు రాసేవిదానంపై అవగాహన కార్యక్రమంను కళ్యాణదుర్గం అక్నాలజీ పైటల్ అధ్వర్యంలో విధ్యార్థులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు.కోఆర్డినేటర్ ఎర్రిస్వామి అధ్వర్యంలో గత సంవర్సరం మండలంలోనే పదవతరగతిలో మెదటిస్థానం పోందిన విధ్యార్థుల తల్లిదండ్రులను సన్మానించి పిల్లలు ఉన్నతస్థాయికి ఎదగాలంటే తలిదండ్రుల కృషిఎంతో ప్రదానంఅని అన్నారు. ఈ సంవత్సరంకూడా మండలంలోనే మెదటి ర్యాంక్ సాదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ ఈశ్వరయ్య సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఓటు అడిగిన స్థానిక టీడీపీ నాయకులు

ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

కుందుర్పి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కుందుర్పిలో మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత, స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయం, రుషిడిగ్రీ కాలేజ్, తదితర సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ప్రైవేట్ ఉద్యోగులను కలిసి స్తానిక టిడిపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని చురుగ్గా కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి గ్రామ కమిటీ అధ్యక్షులు రంగనాథ్, అనంతపురం పార్లమెంట్ కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి మెంబర్ మల్లికార్జున, రిటర్డ్ టీచర్‌ప్రసాద్, 8వ క్లస్టర్ ఇన్‌చార్జ్ శివలింగప్ప, బిసి సాధికార సమితి స్టేట్ డైరెక్టర్ ఆనంద్, ఐ టిడిపి మండల కోఆర్డినేటర్ మఠం అనిల్‌కుమార్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేష్, మాజీ డీలర్‌ప్రసాద్, చాపిరి నారాయణప్ప, మర్రిస్వామి, పుల్లప్ప, శేఖర్, కోడివేండ్ల ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఉట్లమాను పరుష

ఉట్లమాను పరుషలోని దృశ్యాలు

కుందుర్పి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : వడ్డి పాళ్యం గ్రామంలో వెలసిన శ్రీ గుడిబండ ప్రత్యక్ష వీరాంజినేయస్వామి బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా మంగళవారం ఉట్లమాను పరుశ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచు, ఆలయ సిబ్బంది వారు సాయంత్రం 4 గటలకు ఘనంగా నిర్వహించారు. ఉట్ల మానును ఎక్కేందుకు 12 మంది యువకులు పోటీ పడ్డారు. వీరిలో అదే గ్రామానికి చెందిన చిన్న రాజప్ప కుమారుడు రాజప్ప విజేతగా నిలిచాడు. విజయం సాధించిన రాజప్పకు గ్రామ సర్పంచు ఓబన్న, ఆలయ సిబ్బంది వారు పట్టు వస్త్రాలను బహుకరించడం జరిగింది. ఉట్ల మానును ఉత్సవాన్ని చూసేందుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

వాల్మీకి కళ్యాణ మండపానికి వితరణ అందజేసిన వాల్మీకి సోదరులు

వితరణ అందజేస్తున్న వాల్మీకి సోదరులు

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాలలోగల వాల్మీకి సోదరులు, రాయదుర్గంలో నూతనంగా నిర్మిస్తున్న వాల్మీకి కళ్యాణ మండపానికి 12వేల రూపాయలు వితరణ అందజేసినట్లు వాల్మీకి సోదరులు తెలిపారు. గ్రామాలలోగల వాల్మీకి సోదరులు అంతా కలిసి చేతనైనంత వితరణ అందించాలని వారు కోరారు. రాబోవు రోజుల్లో ఇంకా కొంత మొత్తాన్ని వాల్మీకి సోదరుల ద్వారా సేకరించి కళ్యాణ మండపానికి సహకరిస్తామని మండల వాల్మీకి నాయకులు తెలిపారు.

పల్లెపై నిరాధార ఆరోపణలు తగవు

-టిడిపి వడ్డెర నాయకులు

నల్లమాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : వివాద రహితుడు, గత 27 సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎవరికి ఏమి ఇబ్బంది వచ్చినా ఆర్థిక సహాయాలు అందిస్తూ, విద్యాపరంగా రాయితీలుకల్పిస్తూ, దేవాలయాలు, చర్చిలు, మసీదులకు విరాళాలు అందిస్తూఎన్నికల్లో అండగా నిలస్తూ అందరికీ సహాయ సహకారాలు అందిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిపై కొందరు లేనిపోని ఆరోపణలు చేయడం తగదని తెలుగుదేశం పార్టీ వడ్డెర సంఘం నాయకులు సత్యసాయి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి వల్లెపు సోము, వడ్డెర సాధికారత సమితి సత్యసాయి జిల్లా అధ్యక్షులు పల్లపు రవీంద్ర, వడ్డెర సాధికారత సమితి పుట్టపర్తి నియోజకవర్గ అధ్యక్షులు వల్లిపి శ్రీనివాసులు, ఓడిసి మండల ప్రధానకార్యదర్శి పీట్ల సుధాకర్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తన కుటుంబ సభ్యులకంటే ఎక్కువగా కలాలు, మతాలకు అతీతంగా పల్లె సేవ చేస్తున్నారని, మరీ ముఖ్యంగా వడ్డెర్ల పట్ల మంచి అభిమానం కలిగిన వ్యక్తి కాబట్టే అమడగూరు మండలం ఎంపిపి పదవి జనరల్‌కు కేటాయించినా దానిని కాదని వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వెంకటరమణమ్మకు కేటాయించారన్నారు. వీలున్న చోటల్లా ఎంపిటిసి, సర్పంచ్ పదవులను కేటాయించారని, నియోజకవర్గ వ్యాప్తంగా వడ్డెర కార్పోరేషన్ ద్వారా వెయ్యికి పైగా రుణాలు ఇప్పించారన్నారు. అంతేకాకుండా వడ్డెర కార్పోరేషన్ ఛైర్మన్ పదవి ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన వ్యక్తికే కేటాయించాలని పలుమార్లు అధిష్టానం వద్ద పట్టుబట్టేవారని, తమ ఎదురుగానేచాలా సార్లు వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తూ వీలైనంతత్వరగా ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించాలని స్వయంగా నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారన్నారు. అటువంటి వ్యక్తిమీద వడ్డెర్లకు చులకనగా మాట్లాడాడని, నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని, ఒక డిఎస్‌పి స్థాయి వ్యక్తి నియమనిబంధనలు ఉల్లంఘించి ప్రెస్‌మీట్ పెట్టి విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.వైఎస్‌ఆర్‌సిపికి సహాయం చేయాలన్న ఆలోచన ఉంటే తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి రావచ్చన్నారు. చివరిగా వారి వ్యాఖ్యల్లో అవసరమైతే పల్లె రఘునా థ్ రెడ్డికి ఆర్థికంగా సహాయం చేస్తామని చెప్పారని, ఆయనకు ఒకరికి దానం ఇచ్చే గుణం తప్ప తీసుకునే అవసరం లేదన్నారు. మీ సొంత జిల్లా అయిన కడపలో మీరు పనిచేసిన అనంతపురం జిల్లాలో ఇబ్బందులు ఉన్న వేలాది మంది వడ్డెర్లకు సహాయం చేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలే తప్ప ఇలాంటి చౌకబారువిమర్శలు చేయరాదని హెచ్చరించారు.

అభివృద్ధి చేసి చూపించిన వ్యక్తి పల్లె రఘునాథ్ రెడ్డి

నల్లమాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించిన వ్యక్తి మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అని మండల పరిధిలోని పాతబత్తలపల్లి పంచాయతీ ఎనుములవారిపల్లి గ్రామస్తుడు మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, తమ గ్రామంలో ఒక నీటి ట్యాంక్‌నిర్మాణం జరుగుతోందని, తమ భూములు అన్ని ఆ ట్యాంక్ నిర్మాణంలో కోల్పోతున్నందున తమ జీవనాధారం కోల్పోతున్నామని, మాబాధలను చెప్పుకోవడంతో పాటు అందుకు తమకు నష్టపరిహారం అందించి ఆదుకొని తదుపరి నిర్మాణంచేపట్టాలని సంబంధిత రైతులంతా కలసి శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌ను కోరడం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, దీనిలో వైసిపి నాయకులకు ఎక్కడ తప్పు కనిపించిందో అర్థం కావడం లేదన్నారు. నల్లమాడకన్వీనర్ కుల్లాయ్‌నాయక్‌తోపాటు మరికొందరు లేనిపోనివి ఊహించుకొని ఆయనకు సంబంధంలేకపోయినా ఆయనేదో అడ్డుపడినట్లు వ్యాఖ్యలు చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 193చెరువులకు నీరు అందించాలని మొదట ఆలోచనచేసి అందుకు శ్రీకారం చుట్టిన వ్యక్తి పల్లె రఘునాథ్ రెడ్డి అని మరిచిపోరాదని, ఊర్లోకి రానివ్వమనే పెద్దపెద్ద మాట్లాడే అంత స్థాయి మీది కాదు, మీరు అడ్డుపడితే మేము చూస్తూ ఊరుకోమన్నారు. ప్రాజెక్టుకు తాము వ్యతిరేకం కాదని, మాకు న్యాయం చేయమి మాత్రమే కోరడం జరిగిందన్నారు.

పోతుల నాగరాజును గెలిపించండి

ఓటును అభ్యర్థిస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : ప్రజా సంఘాలు బలపరుస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని ప్రజా సంఘాలు సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో బ్యాంకు ఉద్యోగాలకు మార్చి 13న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిఐటియు నాయకులు ఇంతియాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.ఎస్.వెంకటేష్, కోశాధికారి సాంబశివలు మాట్లాడుతూ, ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిసి నాయకుడిగా నాగరాజునుచట్టసభలకు పంపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కార్మిక,రైతాంగ, వ్యవసాయ కూలీల, నిరుద్యోగ సమస్యలపై చట్ట సభలలో మాట్లాడే నాథడే లేడన్నారు. శాసన మండలిలో కార్మిక, కర్షక, రైతాంగ నిరుద్యోగ సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తమ గళం విపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడంలో అగ్రభాగంగా ఉంటారన్నారు. ఏ ఎన్నికలు చూచినా ధనబలం, అధికార దుర్వినియోగం పెరిగిపోతూన్నయన్నారు. శాసన మండలిలో మేధావులు, సమాజం అవగాహన కలిగి ఉండాలన్నారు. బిసి నాయకుడిగా పేదల నిరుద్యోగ కార్మిక, కర్షకుల పక్షాన నిలిచే నాగరాజును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, వ్యా.కా.స నాయకులు రామకృష్ణ, పైపల్లి గంగాద్రి, పెడపల్లి బాబావలి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులపై అక్రమ కేసులు తగదు

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : కదిరి పట్టణంలో టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య జరిగిన ఘర్షణలను కవర్ చేసేందుకు వెళ్ళిన మీడియా ప్రతినిధులపై సిఐ తమ్మిశెట్టి మధు బణాయించిన అక్రమ కేసులు తగదంటూ వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఇండియన్ జర్నలిస్ట్‌ల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జాతీయ కార్యవర్గ సభ్యుడు అయ్యన్నగారి శ్రీనివాసులు, సంతోష్ రెడ్డి, గోపినాథ్ రెడ్డి సంయుక్తగా ఒక ప్రకటన విడుదల చేస్తూ వృత్తిలో భాగంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పాత్రికేయుల సెల్‌ఫోన్లు, కెమెరాలు, లాక్కోని సిఐ లాఠీ చార్జ్ చేసి దుర్భాషలాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న పాత్రికేయులపై ఇటీవల దాడులు అధికమయ్యాయని, కదిరిలో పాత్రికేయులను చితకబాదిన సిఐ మధును బాధ్యతల నుండి తప్పించి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐపై తగిన చర్యలు తీసుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

నారసింహుని నూతన ఆలయం నమూనా రెడీ

ఆలయ నమూనా ఇదే

హిందూపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త హిందూపురం పట్టణ నడిబొడ్డున గాంధీసర్కిల్ ఎదురుగా నూతనంగా నిర్మించనున్న శ్రీలక్ష్మీనార సింహస్వామి ఆలయం నమూనా సిద్ధమైంది. తెలంగాణలోని ప్రముఖ యాదాద్రి ఆలయం శిల్పకారుల్లో ఒకరైన జ్ఞానేశ్వరాచారి ఆ ఆలయ నమూనా రూపొందించారు. మంగళవారం ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయ నమూనా విడుదల చేశారు. హిందూపురంకు తలమానికంగా ఆ ఆలయం దాతల సహకారంతో త్వరలో ప్రారంభించనున్నట్లు జెఇ వెంకటస్వామి, నిమ్మకాయల రాము, మార్కెట్ రామాంజి, కౌన్సిలర్లు రాఘవేంద్ర, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయం పక్కన టాయిలెట్లు నిర్మించ వద్దు : నూతనంగా నిర్మించనున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆనుకుని పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలన్న మున్సిపాలిటీ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఆలయ కమిటీ ప్రతినిధులు, హిందూసంస్థల ప్రతినిధులు చారుకీర్తి, రమేష్‌రెడ్డి, చలపతి, తదితరులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై గతంలో అభ్యంతరం చెప్పినప్పటికి సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు టాయిలెట్లు నిర్మించేందుకు ఆ ప్రదేశాన్ని చదును చేయడాన్ని మంగళవారం ఉదయం గుర్తించారు. దీంతో భక్తుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమయింది. ఎదురుగా శివాలయం, ఇప్పుడు నూతన ఆలయం ఏర్పాటు చేస్తుండగా టాయిలెట్లకు ఎలా అనుమతి ఇస్తారని వారు నిలదీశారు. మున్సిపల్ అధికారులు, పాలకులు ఇప్పటికైనా తమ తీరు మార్చుకుని హ

03ATP28_03ATP28.qxd 28-02-2023 PM 11:25 Page 1

సాంకేతిక రంగంలో వచ్చిన సమూల మార్పులే దేశ అభివృద్ధికి కీలక పాత్ర
- పివికెకె కళాశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

మాట్లాడుతున్న పివికెకె డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.మునికృష్ణారెడ్డి

కార్యక్రమానికి హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
ఆధునిక ప్రపంచంలో రోజురోజుకు సాంకేతిక రంగంలో జరుగుతున్న మార్పులను అందిపుచ్చుకుంటున్న దేశాల యొక్క అభివృద్ధి ఆధార పడిందని పివికెకె డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.మునికృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని పివికెకె డిగ్రీ, పిజి కళాశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశం డిజిటల్ ఇండియాగా పరిణామం చెందడం చాలా అవసరం అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయడం సంతోషకరం అన్నారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనుష్ మాట్లాడుతూ.. విద్యార్థులు వారు చదువుతున్న స్థాయి నుంచే నూతన ఆవిష్కరణలు దిశగా ఆలోచన చేయాలని, అవి కలకాలం నిలిచిపోయి వారి కీర్తిని చాటుతాయని అన్నారు. బోటని హెచ్ఓడి డా.పి. సుశీల మాట్లాడుతూ.. 2023 ఏడాది థీమ్ గురించి విద్యార్థులకు వివరించారు. బోటనీ విద్యార్థినులు షాహిన్, హరిత సైన్స్ దృష్టిలో చిరుధాన్యాలు అవశ్యకతపై విద్యార్థులకు వివరించారు.
అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన పోస్టర్లను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో వీరితోపాటుగా అధ్యాపకులు డా.వైసి పుల్లయ్య, డా.సంజీవ, సుర్యలక్ష్మి, లక్ష్మిప్రసన్న, మహేష్‌బాబు, స్వాతి, దామోదర్‌నాయుడు, శ్రీనివాసరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఘనంగా మెగా సైన్స్ ఎక్స్పో

విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న ఏజిఎం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
కోర్టురోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్రి అధ్యాపకులు టి.ఫిరోజ్‌ఖాన్‌తో కలిసి ఏజిఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 28వ తేదిన సర్‌సివి రామన్ రూపొందించిన రామన్ ఎఫెక్ట్ సందర్భంగా మనము జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని ఏజి ఎం సుబ్బారెడ్డి మాట్లాడారు. రామన్ ఎఫెక్ట్ అనేది సివి.రామన్‌కి ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి గుర్తింపు తెచ్చిన గొప్ప ఆవిష్కరణ అందువలన రామన్‌కి 1930లో ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహుమతి దక్కింది అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సైన్స్ ఎక్స్పోలో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను ఆసక్తిగా తిలకించి వారి యొక్క ప్రాజెక్టులను గురించి వారు వివరించిన తీరు అతిథులను మంద్ర ముగ్ధులను చేశాయి. అతిథిగా విచ్చేసిన ఫిరోజ్ ఖాన్ భౌతిక శాస్త్రంలో మల్టీ పర్పస్ రోబక్షట్ ఎనర్జీ ప్రొం విండ్ మిల్ ఇరిగేషన్ రసాయన శాస్త్రంలో అటామిక్ మోడల్స్, గ్రాఫైట్ స్ట్రక్చర్ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శ్రీ చైతన్య విద్యారంగంలో ఇలాంటి నైపుణ్యాలు తీయడం వలన విద్య సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, డీన్లు రిపిబాల అప్పల నాయుడు, ఏఓ గోపాల్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, సైన్స్ కోఆర్డినేటర్స్ శైలజా, సతీష్, అఖిల మహేష్, నాగవర్ధిని, సావిత్రి గంగాధర్, షేక్షా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సాయి విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరిపించారు. ఇందులో భాగంగా పాఠశాల డైరెక్టర్లు సి.కరుణాకర్‌బాబు, ఎంపి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్యరామ్ పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా.ఎంవి.చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. అందరికీ జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యత, దాని ఉపయోగాలను ప్రజలకు తెలియజే యడమే జాతీయ సైన్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 1986లో నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యునికేషన్ ఎన్‌జిఎస్ టిసి ఫిబ్రరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించాలని కోరింది. అందుకు భారతదేశం ఫిబ్రవరి 28ని విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించబడింది అని చెప్పడం జరిగింది. చంద్రశేఖర్ వెంకటరామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న పరిధన ఫలితాన్ని దృవీకరించిన రోజున ఫిబ్రవరి 28 (1928) జ్ఞాపకార్థం జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. ఇందులో భాగంగా సైన్స్ ఈజ్ నత్తింగ్ బట్ అవర్‌ట్రెడిషన్ అంటూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో ఒక లఘు చిత్రం రూపొందించి ప్రదర్శించారు.

పేద విద్యార్థులకు బాసటగా వందే భారత్ సేవ ఫౌండేషన్ - వ్యవస్థాపకులు తోట సూర్య

ఎడ్యుకేషన్ కెరీర్ క్యాంపును ప్రారంభిస్తున్న కుంచపు గంగాధర్

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
పేద విద్యార్థులకు బాసటగా వందే భారత్ సేవా ఫౌండేషన్ నిలుస్తుందని వ్యవస్తాపకులు తోట సూర్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆకులేడు గ్రామంలో వందే భారత్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విలేజ్ ఎడ్యుకేషన్ కెరీర్ క్యాంపును వందే భారత్ సభ్యులు కుంచెపు గంగాధర్ రిబ్బన్ కట్ చేసి శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు గ్రామంలో ఈ సంవత్సరం జరిగే ఎంసెట్, పాలిసెట్ అర్హత కలిగిన విద్యార్థుళ కొరకు ప్రీ మాక్ సెట్ నిర్వహించడం జరుగుతుందని అదే విధంగా మూడు నెలలపాటు జిల్లాలోని గ్రామ గ్రామా జరిగే ఇంటర్ విద్యార్థులకు విలేజ్ ఎడ్యుకేషన్ కెరిర్‌క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంసెట్, పాలిసెట్ రాసే పేద విద్యార్థులకు ప్రవేశ రుసుమును వందే భారత్ సేవా ఫౌండేషన్ భరిస్తుందని ఈ అవకాశాన్ని కళాశాలలోని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8686 181839, 9121077503 అనే నెంబర్లలో సంప్రదించాలని, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాధిక, వీరేష్, ఉదయశ్రీ, దిలీప్, పావని, అశోక్, ధనలక్ష్మి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంకు రెండవ వైస్ చైర్మన్‌గా బావిగడ్డ రమణయ్య ఏకగ్రీవం
- అభినందనలు తెలిపిన బ్యాంకు డైరెక్టర్లు

రమణయ్యను సన్మానిస్తున్న బ్యాంకు డైరెక్టర్లు

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం శ్రీకృష్ణదేవరాయ భవన్‌లో అర్బన్ బ్యాంకు బోర్డు సమావేశంలో అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అర్బన్ బ్యాంకు రెండవ వైస్ చైర్మన్ బావిగడ్డ రమణయ్యను బ్యాంకు డైరెక్టర్లు అందరూ అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బ్యాంకు డైరెక్టర్లందరూ బావిగడ్డ రమణయ్యను అభినందించారు. చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్స్ అందరూ రెండవ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన బావిగడ్డ రమణయ్యని శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. రమణయ్య మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో నన్ను రెండవ వైస్ చైర్మన్‌గా నియమించిన చైర్మన్ జెఎల్ మురళీధర్‌కి, వైస్ చైర్మన్ కృష్ణకుమార్‌కి, డైరెక్టర్లు అందరికీ, నేను వారికి కృతజ్ఞతలు తెలియ జేస్తూ నీటి నిజాయితీ నిబద్ధతో బ్యాంకు సేవలు అందిస్తానని రమణయ్య తెలియ జేశారు. ఈ సమావేశంలో అర్బన్ బ్యాంకు మొదటి వైస్ చైర్మన్ బోయ కృష్ణకుమార్, బ్యాంకు డైరెక్టర్లు, సుంకర రమేష్, వెంకటాద్రి, వడ్డేమని, రామాంజినేయులు, గోల్డ్ బాషా, బోయ రాధమ్మ, రొళ్ల భాస్కర్, చింతా భాస్కర్, చంద్రశేఖర్, బ్యాంకు సీఈఓ విజయభాస్కర్ పాల్గొన్నారు.

నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న డేగల కృష్ణమూర్తి

నారా లో కేష్‌తో కలిసి పాదయాత్ర చేస్తున్న డేగల కృష్ణమూర్తి

శింగనమల,
ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి పాల్గొన్నారు. మంగళవారం నారా లోకేష్ యువగళం పాదయాత్ర చంద్రగిరి నియోజకవర్గం, చంద్రగిరి మండలం అయితేపల్లి గ్రామంలో 29వ రోజు రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, టిడిపి నేతలు పెద్ద నాగముని, బిసి సెల్ జిల్లా నాయకులు బ్యాళ్ల నాగేంద్ర, తెలుగు యువత అధ్యక్షులు నరేంద్ర కుమార్, బిసి సెల్ కార్యనిర్వహక కార్యదర్శి కోయగూర పెద్దన్న, బండమీద పల్లి చెంద్రాయుడు, లోలూరు నారాయణ స్వామి, తరిమెల చిరంజీవి తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం సిపిఎం శ్రేణులు ప్రచారం

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల కోసం సిపియం నాయకులు ప్రచారం

ఆత్మకూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి గెలుపు కోసం మంగళవారం ఆత్మ కూరులో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఆత్మ కూరు లో గల ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలల్లో ఎమ్మేల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్రనాయకులు ఓబులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతు గల వారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ ఎమ్మేల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా కార్యదర్శి నాగేంద్ర కుమార్, కె,వి,పి,ఎస్ జిల్లా కార్యదర్శి ఓ,నల్లప్ప, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, సిపిఎం మండల నాయకులు శివశంకర, రామయ్య, జయమ్మ, రాజేశ్వరమ్మ, చౌడమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో మై హోమ్ ల్యాబ్ 2023

నమూనాలను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
స్థానిక గుత్తి రోడ్, సంగమేష్ నగర్‌లో మాంటిస్సోరి పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని మై హోమం ల్యాబ్ అనే ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. సౌరశక్తి ద్వారా పనిచేసే వీధి దీపాలు, యంత్రాలు, వాహనాలు, గృహోపకరణాలతో కూడిన సోలార్ స్మార్ట్ సిటీ, అంధులకు ఉపయోగపడే సెన్సారీ వాకింగ్ స్టిక్, టాకింగ్ రోబోట్, ద జర్నీ ఆఫ్ ఆస్ట్రోనాట్, ఆర్డ్‌క్వేర్ అలారం, పైర్ అలారం, నూటన్ గమన సూత్రాల నిరూపణ, హ్యూమన్ ఆర్గాన్స్, డిఎన్ఎ మోడల్‌స, రైస్ వాటర్ తదితర ప్రాజెక్టులు సందర్శకులను అమితంగా ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా కెజి చిన్నారులు ప్రథమ చికిత్స, రహదారి భద్రత, మానవ శరీర భాగాలు, పరిసరాలు-పరిశుభ్రత వంటి వివిధ అంశాలను తమ ముద్దు ముద్దు మాటలతో వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల కరస్పాండెంట్ సి.సూర్యనా రాయణరెడ్డి, కార్యదర్శి కె.మాధవి చిన్నారుల విజ్ఞాసను, సృజనాత్మకతను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.రమాదేవి, బి.పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సెయింట్ అగస్టీన్ పాటశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న ప్రన్సిపాల్ సిస్టర్ వజియకుమారి

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
సర్‌సివి రామన్ జన్మదినం సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవం సెయింట్ అగస్టీన్ పాఠశాలలో సిస్టర్ విజయకుమారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఇందులో ఎంతో మంది విద్యార్థులు సైన్స్ పరికరాలను తయారు చేసి వారి ప్రతిభను కనబర్చారు. రక్త పరీక్ష నమూనా, మూత్ర పిండాల పనితీరు, భూకంపాల రాకను పసిగట్టే యంత్రం, సౌర కుటుంబం దాని పని తీరు లాంటి ఎన్నో కొత్త ప్రయోగాలు ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థులుందరిని ప్రధానోపాధ్యాయులు స్టిర్ విజయకుమారి అభినందించారు.

ఊపందుకున్న పశ్చిమ రాయలసీమ టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి ప్రచారం
- జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
పశ్చిమ రాయలసీమ టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌గోపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ శాసనసభ్యులు అనంతపురం ఇన్‌చార్జ్ ప్రభాకర్ చౌదరి ఆదేశాలతో క్లస్టర్ ఇన్‌చార్జ్ సరిపూటి రమణ ఆధ్వర్యంలో మంగళవారం 28వ డివిజన్ అశోక్‌నగర్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించమని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్‌ప్రధాన కార్యదర్శి మనోహర్ జిల్లా అధికార ప్రతినిధి నారాయణస్వామి యాదవ్, జిల్లా తెలుగు యువత ప్రదాన కార్యదర్శి సుధాకర యాదవ్, సరిపూటి శ్రీకాంత్, ఓబులరెడ్డి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యావంతులు అందరూ నాయకులతో జగనురెడ్డి చెప్పిన మాటలు నమ్మి మోసపోయాం సిపిఎస్ రద్దు చేస్తా అని ఉద్యోగస్తులను మోసం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పి నాడు, ఈ ఎన్నికల్లో మాతడాకా చూపిస్తామని తెలుగుదేశం పార్టీ బలప రిచిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపిస్తామన్నారు.

ముంటిమడుగు కేశవరెడ్డి పలువురికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

గార్లదిన్నె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
గార్లదిన్నె మండల పరిధిలోని మార్చి 1తేదిన చెక్కభజన కార్యక్రమానికి 5వేలరూపాయలను అందజేయడం జరిగింది. అలాగే బుక్కరాయ సముద్రం మండలం జన చైతన్య కాలనీలో నివాసం ఉన్నటువంటి టిడిపి కార్యకర్త షేక్ బాబావలి అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ శింగనమల నియో జకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని ఆయనమెరుగైన వైద్యం కొరకు 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నియోజక వర్గ పరిధిలోని ఎక్కడైనా నిరుపేదలు ఉంటే అలాంటి వారికి ఆరోగ్య ఆర్థిక పలు శుభకార్యాల కేతన సంప్రదిస్తే ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకడవకల్లు హరిప్రసా ద్‌రెడ్డి తలారి నల్లప్ప, వెంకటేషులు, ఉస్మాన్ సుబ్బన్న, ఆదన్న గోపాల్ కుమార్, శ్రీనివాసులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఆలోచించి ఓటు వేసి
- భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిను ఆశీర్వదించండి
- మండల టిడిపి నాయకులు

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

రాప్తాడు,
ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు మండల పరిధిలోనే ఎం.బండమీద పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎమ్మెల్సీ అభ్యర్థి తరుపున మండల టిడిపి నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహిజుంచారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ.. సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తును కల్పించే సందేశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, బోయ వెంకటరాముడు, పెద్ద చెన్నారెడ్డి, ఎంపిటిసి జాఫర్, భోగినేపల్లి రమేష్‌నాయుడు, బోయ అక్కులప్ప, గంగలకుంట కిష్ట తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలకు డాక్టర్ మైరెడ్డి నీరజ చేసిన సేవలు అభినందనీయం
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్య పర్యవేక్షకుడు ఆచార్య డాక్టర్ రఘునందన్

వైద్య కళాశాలకు డాక్టర్ మైరెడ్డి నీరజను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
22 సంవత్సరాలు అనంత వైద్య కళాశాలలో తన ఉద్యోగ జీవితాన్ని గడిపి దాదాపు 8 సంవత్సరాలకు పైగా ప్రిన్సిపాల్‌గా ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురం మహిళా ప్రిన్సిపాల్‌గా పని చేసే పదవి విరమణ చేసిన ప్రిన్సి పాల్ ఆచార్య డాక్టర్ మైరెడ్డి నీరజను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం, ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్లు, మెడికోలు, సిబ్బంది తదితరులు అత్యంత ఘనంగా కళాశాల ఆడిటోరియంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మైరెడ్డి నీరజ మాట్లాడుతూ.. నా జీవితంలో ఎక్కువ భాగం ఉద్యోగ జీవితాన్ని ఈ కళాశాలలోని చేసినందుకు, ఒక మంచి టీంతో కలిసి నేను పని చేసినందుకు చాలా గర్వపడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెషర్ మెడికో కుమారి పరిణీత సాయి చేసిన కూచిపూడి నృత్యం, అచ్చయ్య డాక్టర్ నవీన్ అహ్మద్ పాడిన దేశ భక్తి గీతం, సూపరి ంటెండెంట్ డాక్టర్ రఘునందన్ పాడిన సినీ గీతం వచ్చిన అతిథులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. తర్వాత వైద్యులు మెడికల్ ఉపాధ్యాయేతర సిబ్బంది, ల్యాబ్ టెక్నిషియన్లు, మినిస్టీరియల్ స్టాఫ్ ప్రిన్సిపాల్ నిరంజన్ అత్యంత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్‌మెంట్ హెచ్ఓడిలు, వైద్య ఉపాధ్యాయులు, డాక్టర్ వైఎంఎస్ ప్రసాద్, డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ భవాని, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ పద్మశ్రావణి, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రావణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అప్పులబాధ భరించలేక రైతు ఆత్మహత్య

రామకృష్ణ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

నార్పల రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని మసీదుకట్ట కాలనీలో నివాసం వుంటున్న పెరవలి రామకృష్ణ అనే రైతు తన మూడెకరాల పొలంలోరెండు ఎకరాల్లో చీనీ తోట, ఎకరం పొలంలో మామిడి పంటను సాగు చేశాడు. ఇందుకు గాను దాదాపు 12 లక్షల రూపాయల వరకు అప్పులు చేశారు. అప్పులు తీర్చలేక ఆది వారం పురుగుల మందు తాగడంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం బాధితున్ని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రైతు రామకృష్ణ మృతి చెందారు. మృతుని భార్య పెరవలి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాఘవరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పుట్టిన రోజు వేడుకలు

ముంద డుగు లక్ష్మినారాయణకు కేక్‌ను తినిపిస్తున్న దృశ్యం

గార్లదిన్నె,
ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
గార్లదిన్నె మండల పరిధిలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎస్సీ సెల్ మండల కన్వీనర్ ముందడుగు లక్ష్మినారాయణ పుట్టిన రోజు వేడుకలను శింగనమల శాసనసభ్యులు జొన్నలగడ్డ పద్మావతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగాకేక్‌ను కట్ చేయగా.. రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి కేకును తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు ధనుంజయ, బిఎస్ రామాంజినేయులు, బృందావన రామాంజినేయులు, ఎగువపల్లి రవీంద్ర, మర్తాడు కుళ్లాయప్ప, వారి మిత్రులు, శ్రేయోభిలాషులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక రంగంలో విద్యార్థులు రానించాలి
- శ్రీ చైతన్యలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులతో విద్యార్థులు

పామిడి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
శాస్త్ర సాంకేతిక రంగంలో విద్యార్థులు రానించాల్సిన అవసరం ఎంతైనా వుందని శ్రీ చైతన్య పాఠశాల సీఈఓ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. తయారు చేసిన ప్రాజెక్టులను ఆవిష్కరిస్తూ వాటి పనితీరుపై వివరించిన విద్యార్థులను సంతోష్‌రెడ్డి, రమణారెడ్డి అభినందించారు. విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీ యటానికి సైన్స్ ప్రాజెక్టులు ఎంతగానో దోహద పడుతాయని తెలిపారు. కంప్యూటర్ యుగంలో దూసుకెళ్తూ విద్యార్థులు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. విద్యాప్రమాణాలు అడుగంటిపోతున్న త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల గెలిపించుకోవడమే మన లక్ష్యం

- వైసీపీ ఉరవకొండ ముఖ్య నాయకులతో సమావేశంలో మంత్రి ఉషశ్రీ చరణ్ - హాజరైన ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, పరిశీలకులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

మాట్లాడుతున్న రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి,

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికల్లో వైసీపీ బలపరుస్తున్న పట్టభద్రుల స్థానం అభ్యర్థి వెన్నపూస రవీం ద్రరెడ్డి, ఉపాధ్యాయ స్థానం అభ్యర్థి రామచంద్రారెడ్డిలను గెలిపించుకోవడమే మన ముందున్న లక్ష్యమని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు.

పట్టణంలోని జాతీయ రహదారికి పక్కనగల దేవాంగ కళ్యాణ మండపంలో మంగళవారం వైసీపీ ఉరవకొండ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన జరుగగా మంత్రితోపాటు అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య, నూతన ఎమ్మెల్సీ మంగమ్మ, వైసీపీ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో నాంది పలికి విజయపరంపరను కొనసాగిద్దామని పిలుపు నిచ్చారు. గడిచిన 4 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని పట్టభద్రులు, ఉపాధ్యాయులకు వివరించి ఓట్లను అభ్యర్థించాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు నిత్యం ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని వారి ఎత్తుగడలను తిప్పికొట్టాలని జగనన్న కుటుంబ సభ్యులైన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు కంకణ బద్ధులై పనిచేయాలన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోవుంటే జరిగే మేలు, లేకుంటే ఎదుర్కొనే కష్టనష్టాలను అందరికీ వివరించాలన్నారు. నియోజకవర్గంలో 5,300 మంది పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని ఎక్కువ ఓట్లు వైసీపీ అభ్యర్థికే వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, జేసీఎస్, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం జగన్ కుట్ర రాజకీయం

- అప్రజాస్వామిక సీఎంకు గుణపాఠం చెప్పాలంటే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన వారిని గెలిపించుకునేందుకు అధికారులను అడ్డుపెట్టుకుని కుట్రలు కుతంత్రాలతో వ్యవహరిస్తున్నాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలతోపాటు ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని తన పార్టీ సభ్యులే మెజార్టీ ఉన్నా సీఎం జగన్ వాళ్లను నమ్మే పరిస్థితి కనపడటం లేదని ఎన్నికలపై విశ్వాసం లేకుండా పోయిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎన్నికలన్నీ ఏకగ్రీవం చేసుకోవాలనే దుర్మార్గమైన ఆలోచనతో అధికారులను అడ్డుపెట్టుకుని దిగజారి పోయాడని ఏకరువు పెట్టారు. ఏపి అసెంబ్లీలో వైసీపీకి 155 మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని తూర్పారబట్టారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి సీఎం జగన్ ఏమి చేశాడో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం జగన్ అక్రమాలు, అన్యాయానికి పాల్పడి ఎలాగైనా గెలవాలనే కుట్ర రాజకీయాలు చేస్తున్నాడని దేశంలో ఏ ముఖ్య మంత్రి కూడా ఇలా అప్రజాస్వామిక, అవినీతి అక్రమాలకు పాల్పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్మార్గమైన ముఖ్యమంత్రి జగన్‌కు గుణపాఠం చెప్పేందుకు విద్యావంతులైన ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అధ్యాపకులు, మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లకు అవకాశం వచ్చిందని దాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. రెండు ఉపాధ్యాయ స్థానాలు, 3 పట్టభద్రుల స్థానాలకు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో పిడి ఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణ స్వామి, మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, రాజేష్‌గౌడ్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

మాజీ మంత్రి పల్లెపై నిరాధార ఆరోపణలు తగవు

- టీడీపీ వడ్డెర నాయకులు - వడ్డెర్ల పట్ల అపార అభిమానం కలిగిన వ్యక్తి పల్లె రఘునాథరెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

మాజీమంత్రి వివాధ రహితుడు పల్లె రఘునాథరెడ్డి మీద ఇద్దరు ముగ్గురు వడ్డెర నాయకులు వైసీపీతో కుమ్మక్కు అయి లేని పోని ఆరోపణలు చేయడం సరికాదని టిడిపి జిల్లా నేతలు, వడ్డెర్ల సంఘం నాయకులు వల్లెపు సోము, పల్లెపి రవీంద్ర, వల్లెపి శ్రీనివాసులు, ఎల్‌ఐసి నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డెర్ల సంఘం నాయకులు చేసిన ఆరోపణలు మమ్మలని తీవ్రంగా బాధించాయి.. దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. పల్లె రఘునాథరెడ్డి 27 సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎవరికీ ఏమి ఇబ్బంది వచ్చినా, ఎవరికి ప్రమాదం జరిగినా, మరణించినా, ఆసుపత్రిలో ఉన్నా ఆర్థిక సహాయం చేస్తూ విద్య పరంగారాయితీలు ఇస్తూ, దేవాలయాలు, చర్చిలకు, మసీదులకు విరాళాలు ఇస్తూ, ఎన్నికల్లో అండగా నిలుస్తూ అందరికీ ఆర్థికంగా సహాయం చేస్తున్న విషయం యావత్తు ప్రజానీకానికి తెలిసిందే అన్నారు. తన కుటుంబ సభ్యులు కంటే ఎక్కువగా కులాలకు మతాలకు అతీతంగా సేవ చేస్తున్నారన్నారు. మరీ ముఖ్యంగా వడ్డెర్ల పట్ల మంచి అభిమానం కలిగిన వ్యక్తి కాబట్టే అమడగూరు మండలం ఎంపిపి పదవి బిసిజనరల్‌కు వచ్చినా, దానిని కాదని వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వెంకట రమణమ్మకు కేటాయించారన్నారు.

వీలు ఉన్న చోటల్లా ఎంపిటిసి సర్పంచు పదవులు కేటాయించారన్నారు. పార్టీలో ఉన్నత స్తానాలు కలిగిన పదవులకు స్వయం గా సిఫారసు చేశారన్నారు. వడ్డెర కార్పోరేషన్ ద్వారా నియోజకవర్గంలో వెయ్యికిపైగా లోన్లు ఇప్పించారు అని వివరించారు. వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ పదవి అనంతపురం జిల్లా వ్యక్తికి ఇవ్వాలని అధిష్టానం వద్ద గట్టిగా సూచిం చారన్నారు. మా ఎదురుగా చాలా సార్లు వడ్డెర్లకు రాజకీ య ప్రాధాన్యత కల్పిస్తూ వీలైనంత త్వరగా ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించా లనిస్వయంగా నారా చంద్రబాబునాయుడును విజ్ఞప్తి చేశారని వారు గుర్తు చేశారు. అటువంటి వ్యక్తి మీద ఆచితూచి మాట్లాడే వ్యక్తి మీద వడ్డెర్లకు చులకనగా మాట్లాడాడు అని నిరాధార ఆరోపణ చేయడం సరికాదన్నారు. ఆయన ఎప్పుడు అందరినీ గౌరవంగా చూస్తారు. ఎవరో చెప్పిన మాట విని ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఒక డిఎస్పీ స్థాయి వ్యక్తి నియమ నిబంధనలు ఉల్లంఘించి ప్రెస్ మీట్ పెట్టి రాజకీయ విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. వైఎస్ఆర్‌సిపికి సహాయం చేయాలనే ఆలోచన ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి రావచ్చు. అంతే కానీ ఏ రోజు గుర్తు రాని వడ్డీలు ఈ రోజు అయినా గుర్తుకు వచ్చినందుకు సంతోషం అన్నారు. మీరు గతంలో ఈ ప్రాంతంలో పని చేసినప్పుడు కనీసం మన కులం పేరు కూడా చెప్పలేదు. ఎవరికి సహాయం చేసిన దాఖలాలు కూడా లేవన్నారు. ఇప్పటికైనా మంచి ఉత్తమమైన వ్యక్తి మీద ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. సంఘాలకు సమావేశాలకు పల్లె రఘు నాథరెడ్డి వ్యతిరేకం కాదని, ఆయన అందరినీ సమానంగా చూస్తారన్నారు. ఇంకోసారి ఇలాంటివి పునరావృతం జరిగితే అంతే ధీటుగా ఎదుర్కోవాల్సి వస్తుం దన్నారు. చివరిగా తమరి వ్యాఖ్యల్లో అవసరమైతే పల్లె రఘునాథరెడ్డికి ఆర్థికంగా సహాయం చేస్తాము అన్నారు. ఆయన ఒకరికి దానం ఇచ్చే గుణం తప్ప తీసుకునే అవసరం లేదు. ఆయనకు ఇస్తామన్న ఆర్థిక సహాయం ఏదో డిఎస్పీగా డబ్బులు ఎక్కువ సంపాదించాను అని చెప్పకనే చెప్పావు. కాబట్టి మీ సొంత జిల్లా అయిన కడప లేదా మీరు పని చేసిన అనంతపురం జిల్లాలోని ఇబ్బందుల్లో ఉన్న వేలాది వడ్డెర్లకు వారందరికీ సహాయం చేసి మీ చిత్తశుద్ధి చాటుకోవాలని కోరుతున్నామని వారు ప్రకటనలో వివరించారు.

పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఓటర్లకు ఓటర్ స్లిప్పులు నేటి నుంచి జారీ

- విఆర్ఓ లేదా బూత్ స్థాయి అధికారుల నుండి ఓటర్ స్లిప్‌లు పొందాలి - రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం,

ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఓటర్లకు ఓటర్ స్లిప్పులు నేటి నుంచి జారీ చేస్తున్నామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెల 13వ తేదిన నిర్వహించనున్న కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమం డలి ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఓటర్లకు ఓటర్ స్లిప్పులు నేటి నంఉచి జారీ చేస్తున్నామని తెలిపారు. ఆ స్లిప్పులను సంబం ధిత విఆర్ఓ లేదా బూట్ స్థాయి అధికారుల నుంచి ఓటర్ స్లిప్పులు పొందాలని పై ప్రకటనలో జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్

వాణిజ్య బ్యాంకుకు ధీటుగా సహకార బ్యాంకు సేవలు - ఏడిసిసి బ్యాంకుచైర్మన్ లిఖిత

అనంతపురం సిటీ,

ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

వాణిజ్య బ్యాంకులకు ధీటుగా సహకార బ్యాంకు సేవలను అందించడం జరుగుతోందని ఏడి సిసి బ్యాంకు చైర్మన్ లిఖిత పేర్కొన్నారు. సహకార బ్యాంకు ఉద్యోగులకు జిఎస్‌టి, ఇన్‌కం ట్యాక్స్ డిపాజిట్ మొబలైజేషన్‌లపై శిక్ష ణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ.. బ్యాంకు సిబ్బందికి ఇన్‌కం ట్యాక్స్ జిఎస్‌టి అంశాలపై శిక్షణ ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు సహకార సంఘాల సీఈఓలతోపాటు సహకార సంఘాల అధ్యక్షులు కూడా రాబోవు రోజుల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిక్షణ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. రిటైర్డ్ సిఇఓ వేములేటి నరసింహారెడ్డి మా ట్లాడుతూ.. రాష్ట్ర సహకార యూనియన్ నిర్వ హిస్తున్న శిక్షణ కార్యక్రమాల ను సద్వినియోగం చేసుకోవాలని ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

ఎస్సై ప్రిలిమినరీ పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించి అనంతపురం పోలీస్ లైబ్రరీ

- ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక పరీక్షల్లో పోలీసు లైబ్రరీ నుంచి 98 మంది క్వాలిఫై ఈవెంట్స్‌కు అర్హత - క్వాలిఫై అభ్యర్థులకు జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి అభినందనలు

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు శాఖ నిర్వహిస్తున్న పోలీస్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ కమ్ డిజిటల్ లైబ్రేరీ అద్భుత ఫలితాలు కనపరుస్తోంది. జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి మంచి సంకల్పంతో ప్రారంభించిన అనతి కాలంలోనే ఈ లైబ్రరీ నిరుద్యోగ అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ విజయాలు సాధిస్తూ మార్గదర్శకంగా నిలుస్తోంది. మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో ఎస్సై ఉద్యోగాలప్రాథమిక పరీక్షల్లో 98 మంది అభ్యర్థులు ఈవెంట్స్ తదితర పరీక్షలకు ఎంపికయ్యారు. కానిస్టేబుల్‌ప్రిలిమినరీ పరీక్షల్లో 94 మంది అర్హత సాధించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా.. ముగ్గురు బ్యాంకు ఉద్యోగాలు సాధించారు. ఇటీవల జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో ముగ్గురు ప్రిలిమ్స్ క్వాలిఫై అయి మెయిన్స్‌కు సెలెక్ట్ అయ్యారు. యుఎస్‌సి-2022 సివిల్స్ పరీక్షల్లో ఒకరు ప్రిలిమ్స్ కూడా క్వాలిఫై కావడం విశేషం.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిని గెలిపించండి

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ,

ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యా యుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించా లని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఓటర్లను అభ్యర్థిం చారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతుగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మంగళవారం ప్రచారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పంచాయితీ రాజ్, ఇంజినీరింగ్ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయాలలో ఆమె ఉద్యోగస్తులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు ఓటు వేయా లని ప్రచారాన్ని నిర్వహించారు. పట్టభద్రులంతా వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. ప్రచార కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్రకార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

హిందూపురంపై రసాయన వ్యాప్తితో ప్రజల్లో ఆందోళన

- కమీషనర్ చొరవతో బయటపడ్డ ప్రదేశం

హిందూపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

కొద్ది రోజులుగా హిందూపురం పట్టణ ప్రాంతంపై రాత్రి వేళల్లో రసాయనాలతో కూడి విషవాయువులు వ్యాపిస్తుండడంతో ప్రజల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తి తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తాజాగా సోమవారం రాత్రి మరోమారు ఇదే తరహాలో శ్రీనివాసనగర్, రైల్వేరోడ్డు, రహమత్ పురం, బైపాస్‌రోడ్డు, టీచర్స్‌కాలనీ, రైల్వేస్టేషన్, తదితర ప్రాంతాల్లో రాత్రి 9 గంటల నుండి ఈ వాయువులు వ్యాపించాయి. ఇళ్లలో గ్యాస్ లీకైతే ఎలా వాసన వస్తుందో అలాగే వుండడంతో తమ ఇళ్లలో సమస్య వుందేమోనని పలువురు పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు తన నివాస ప్రాంతంలో కూడా రావడంతో ఆయనతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఒక్క సారిగా రాత్రి రోడ్లపైకి వచ్చారు. వెంటనే అప్రమత్తమైన కలెక్టర్ సబ్ కలెక్టర్, పోలీసుశాఖ, మున్సి పల్ సిబ్బందితో, కాలుష్యనియంత్రణ మండలి అధికారులతో మాట్లాడారు. ఎక్కడినుండి వ్యాపిస్తున్నాయని పోలీసులు, మున్సిపల్ సిబ్బంది రాత్రి పలుచోట్ల వెళ్లి పరిశీలించినా కనుగొనలేక పోయారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారి శంకర్ రావు మంగళవారం ఉదయం తమ ఉద్యోగి ఎనలిస్ట్ మహేష్‌ను ఇక్కడకు పంపారు. లక్షలాది రూపాయల విలువైన ప్రత్యేక పరికరంతో ఆయన ఇక్కడికి వచ్చి కమీషనర్‌తో మాట్లాడగా ఆటోనగర్ ప్రాంతం నుండి ఇవి వస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఆ మేరకు మహేష్ అక్కడికి వెళ్లి పరిశీలించగా బైపాస్‌రోడ్డు సమీపంలోని పాడుబడిన 40 అడుగుల లోతైన బావి నుండి రసాయనాల పొగలు వస్తున్నట్లు కనుగొన్నారు. కమీషనర్, పోలీసు అధికారులు అక్కడికి చేరుకుని ఫైర్‌శాఖ సిబ్బందితో మంటలు ఆర్పివేసే పనులు ప్రారంభించారు. కియా కార్ల పరిశ్రమ, ప్లాస్టిక్ పరిశ్రమ, పట్టణంలోని నర్సింగ్‌హోంలు, తదితర చోట్ల నుండి వ్యర్థాలను గుజీరి వ్యాపారులు సేకరించి వాటిని మట్టిలో పూడ్చి వేయాల్సింది బదులు నిప్పు పెట్టి తద్వారా వచ్చిన ప్లాస్టిక్‌ను తమిళనాడు ప్రాంతానికి తరలించి గుజీరి వ్యాపారాలు అమ్ము కుంటున్నట్లు ప్రాథమికంగా కమీషనర్ గుర్తించారు. ఎవరు ఈ పని చేస్తున్నా రని విచారించినా ఎవరూ చెప్పలేదని తెలిసింది. ఈ బావిని రెండు రోజుల్లో పూడ్చివేస్తామని ఇకపై ఇలాంటి పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. కార్బన్ మోనాక్సైడ్ 4 పిపిఎం లోపు వుండాలని అయితే 40 పిపిఎం రసాయనాలుగా నమోదైంది. అదేవిధంగా విఐసి 5 పిపిఎంకు బదులు 20 పిపిఎం స్థాయికి వుందని వీటిని రోజుల తరబడి పీల్చితే ప్రజలకు క్యాన్సర్ కారకం కావచ్చన్నారు. ఈ బావిని పూడ్చి వేస్తున్న ందున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు చెప్పారు.

పరికరాన్ని చూపుతున్న కమీషనర్

రసాయనాలు వెలువడుతున్న బావి

శ్రీ గవిమఠ సంస్థానాన్ని సందర్శించిన మంత్రి ఉషశ్రీ చరణ్

-మంత్రి వెంట ఎమ్మెల్సీ మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి - శ్రీ సిద్ధేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు -సన్మానించిన పీఠాధిపతి జగద్గురు శ్రీ చెన్నబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని శ్రీ గవిమఠ సంస్థానాన్ని శ్రీచంద్ర మౌళీశ్వరుని బ్రహ్మోత్సవాలు జరుగుతున్న వేళ మంగళవారం మధ్యాన్నం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ సందర్శించారు. జిల్లా కేంద్రం నుండి వచ్చిన మంత్రి నూతన ఎమ్మెల్సీ మంగమ్మ, స్థానిక మాజీ ఎమ్మెల్యే వై.విశ్వే శ్వరరెడ్డి, వైసీపీ పరిశీలకులు, చిత్తూరు జెడ్పీ ఛైర్మెన్ శ్రీనివాసులు తదితరులతో కలిసి గవిమఠానికి చేరుకోగా మఠం సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ అర్చకులతో కలిసి స్వాగతం పలికారు. మంత్రి ఉషశ్రీ చరణ్ తదితరులు తొలుత శ్రీ గవి సిద్దేశ్వరాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించగా అర్చకులు విరుపాక్షి వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మఠం 8వ పీఠాధిపతి జగద్గురు శ్రీ చెన్నబ సవరాజేంద్ర మహాస్వామిని కలువగా మంత్రి, ఎమ్మె ల్సీ, మాజీ ఎమ్మెల్యే తదితరులను ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, 9వ వార్డు సభ్యుడు చేజాల ప్రభాకర్, విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి, వజ్రకరూరు సర్పంచ్ మోనలిసా, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గవిసిద్ధేశ్వరస్వామికు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్సీ మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు

పీఠాధిపతి జగద్గురు శ్రీ చెన్నబసవ రాజేంద్ర మహాస్వామితో మంత్రి తదితరులు

కన్నుల పండువగా శ్రీ బసవేశ్వర ఉత్సవం

- శ్రీ చంద్రమౌళీశ్వరునికి పీఠాధిపతుల ప్రత్యేక పూజలు - సాంప్రదాయ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ నవమి మంగళవారం రాత్రి ప్రాధాన్యతగల శ్రీ బసవేశ్వర ఉత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. ఉదయం మహా గణారాధన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరుగగా మఠం పీఠాధిపతుల సమాధులకు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రాధాన్యత గల బసవేశ్వర ఉత్సవాన్ని తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. సంప్రదాయం ప్రకారం శ్రీచంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి శ్రీబసవేశ్వర వాహనంలో ప్రతిష్టించి ఉత్సవాన్ని నిర్వహించారు. గజలక్ష్మి ముందు నడుస్తుండగా ఉత్సవం కొనసాగింది. ఈ ఉత్సవంలో పీఠాధిపతులు శ్రీ జగద్గురు చెన్నబస వరాజేంద్ర మహాస్వామి, ఉత్తరాధికారి శ్రీ కరిబసవ రాజేంద్ర మహాస్వామి, ఆదోని చౌకీ మఠం శ్రీ కళ్యాణిస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ, దేవాదాల యశాఖ ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి, ఏజెంటు పి.రాజ న్నగౌడ్, వీరశైవ సంక్షేమ సంఘం ప్రతినిధి పాల్తూరు శంకర్, గవిమఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాన్ని తిలకి ంచడానికి భక్తులు పెద్దఎత్తున తరలిరాగా గవిమఠం ఆవరణం కిక్కిరిసింది.

శ్రీ చంద్రమౌళీశ్వరస్వామివారి పూజల్లో పాల్గొన్న పీఠాధిపతి ఉత్తరాధికారి, సహాయ కమీషనర్ తదితరులు

శ్రీ బసవేశ్వర ఉత్సవం కొనసాగుతున్న దృశ్యం

గృహ సారథుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నల్లచెరువు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

ఈ నెల 13న జరగబోవు పట్టభద్రులు, ఎమ్మెల్సీఎన్నికలకు సంబంధించిన కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి అధ్యక్షతన మండలం లోని జోగన్నపేట, పి.కొత్తపల్లి, ఎం అగ్రహారం పంచాయతీ పరిధిలో గృహ సారథులు, వాలంటీర్‌లు,సచివాలయ కన్వీనర్లు, స్థానిక వైసిపి నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలలో వైకాపా పార్టీ తరుపున పోటీ చేస్తున్న వెన్నుపూస రవీందర్‌రెడ్డిని గెలిపించాలని, ఇదివరకు నూతనంగా ఎన్నికకాబడిన గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు వారి పరిధిలో ఉన్న కుటుంబాలకు వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వారితో చర్చించి ఇంకా ఏమైనా పథకాలకు అర్హులై ఉంటే వారి వివరాలు సేకరించి వారికి లబ్ది చేకూరేలా పనిచేయాలని, పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల కోసం పనిచేయాలని, ఆ ఇంటి సభ్యుల సూచన మేరకు ప్రభుత్వ పనితీరు నచ్చితే 8296082960 నెంబర్‌కు మిస్ కాల్ ఇవ్వాలని తెలిపారు. పార్టీ తరుపున ముద్రించిన కరపత్రాలను ఇంటి యజమాని కోరితే వాటిని ఇంటి ముందు అతికించాలని, ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఓటర్లఇంటి దగ్గరకు వెళ్ళి కచ్చితంగా వారు ఓటింగ్‌లో పాల్గొనే విధంగా చేయాలని తెలిపారు. మార్చి 18నుండి జరగబోవు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ప్రజ లంతా పాల్గొనాలని కోరారు. ఈ క